సంక్షేమ పథకాలతో నవశకం

● 'గడప గడప'లో మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కంబదూరు: వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



బొమ్మనహాళ్: హోసల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కంబదూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు అర్హులందరికీ అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని చెర్లోపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల జగనన్న పాలనలో చేకూరిన లబ్ధిని వివరించారు. అలాగే స్థానిక సమస్యలకు మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక కులమతాలు, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్నను రానున్న ఎన్నికలలో ఆదరించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ రామ్మోహన్, సచివాలయాల కన్వీనర్ సాకే గంగాధర, ఎంపీటీసీలు నీరుగంటి భాస్కర్, మారెన్న, నాయకులు వెంకటేశులు, కదిరదేవరపల్లి హనుమంతరాయుడు, రాఘవేంద్ర, బయ్యన్న, గోవిందు, బోర్ల మల్లేష్, డీలర్ నాగేంద్ర, పాకూరు కిష్టప్ప, రాజేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న

బొమ్మనహాళ్: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అలుపెరగని కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దర్గాహొన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వన్నల్లి, హోసల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారు పథకాల ద్వారా పొందిన ప్రయోజనాన్ని వివరించి బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. రైతులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి ముంగిటే అందజేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఇల్లులేని వారిని గుర్తించి వారికి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణాలను చేపట్టి కొత్త గ్రామాలను జగనన్న కాలనీల రూపంలో నిర్మిస్తున్నామన్నారు. గతంలో ప్రజలను అన్నివిధాలా మోసం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని విప్ విమర్శించారు. ప్రజలు కోరుకునే విధంగా పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు నాగరత్నమ్మ, రమేష్, సర్పంచ్ శంకుతలమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నాయకులు వన్నల్లి రామాంజనేయులు, మనోహర్ శెట్టి ఆనంద్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, నుంకేష్, బడిగే వన్నూరుస్వామి, కోటేశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సురేష్ స్వామి, వీరన్నగౌడ్, చెన్నరాయుడు, నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ-1 గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె. ఈశ్వరరెడ్డి తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

కంబదూరు: మండలంలోని ఐపార్శపల్లిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి పాల్గొననున్నారు. కార్యక్రమానికి మండలంలోని వైస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరు కావాలన్నారు.

నేడు మంత్రి పర్యటన

బ్రహ్మసముద్రం: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. సోమవారం ఉదయం 07.30 గంటలకు మండలంలోని పాలవాయి గ్రామంలో రైతులకు రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించనున్నారు.

క్లుప్తంగా

పకడ్బందీగా ఇంటర్ ప్రవేశ పరీక్ష



పరీక్షలను పర్యవేక్షిస్తున్న బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి

ఉరవకొండ: నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్లలో ఉన్న జ్యోతిరావు బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్‌లో ప్రవేశానికి నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం పరీక్ష మధ్యాహ్నం 1 గంటకు ముగిసింది. పరీక్షలను బీసీ వెల్ఫర్ డీడీ కుష్బుకొఠారి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు మొత్తం 495 మంది దరఖాస్తు చేసుకోగా 363 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జనార్దన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నైపుణ్యం వెలికితీసేందుకే క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్న క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికి తీసేందుకు కికెట్ టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దర్గాహొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో విప్ బ్యాట్ చేత పట్టి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వన్నల్లి రామాంజనేయులు, రామకృష్ణ, మనోహార్‌శెట్టి, ఆనంద్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, వీరన్నగౌడ్, యల్లప్ప, కోటేశ్వరరెడ్డి, బడిగే వన్నూరుస్వామి, నుంకేష్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న ఉరవకొండ లయన్స్ క్లబ్ సభ్యులు

ఉరవకొండ: స్థానిక లయన్స్ క్లబ్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా అవార్డు అందజేశారు. ఆదివారం భీమవరంలో లయన్స్ క్లబ్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవ సభ నిర్వహించారు. ఉరవకొండ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది అత్యధికంగా ఉచిత కంటి వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కార అవార్డును క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జునకు అందజేశారు. క్లబ్ సభ్యులు చిట్టా శ్రీధర్, ప్రభాకర్‌నాయుడు, గణేష్‌బాబు, బాలచంద్ర, నూర్‌మహ్మద్, విశ్వనాథ్, నాగేశ్వరావు, ఇంద్రావతి సురేంద్ర పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై రాస్తారోకో

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదివారం ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారిపై బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా నాయకుడు రమేష్‌బాబు మాట్లాడుతూ శనివారం అర్ధరాత్రి శ్వాస ఆడక మధు అనే యువకుడిని కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి రాగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యహరించి అనంతపురానికి తీసుకెళ్లాలని చెప్పారన్నారు. మధు తండ్రి దివాకర్‌బాబు వైద్య సిబ్బందితో వాగ్వావాదం చేసినా పట్టించుకోలేదన్నారు. పోలీసులు ఎమ్మార్పీఎస్ నాయకులకు శాంతింప చేసి ఆందోళన విరమింపజేశారు.

చెరువు నీటితో భూగర్భ జలాల పెంపు



అరవకూరు చెరువులో నిల్వ ఉన్న నీరు

కూడేరు: మండలంలోని మరుట్ల, అరవకూరు, రామచంద్రాపురం చెరువుల్లో నీరు నిల్వ ఉండడంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంపొందుతున్నాయి. మండలంలోని పీఏబీఆర్ డ్యాం నుంచి ధర్మవరం కుడి కాలువ ద్వారా ఆయా చెరువులకు కుడి కాలువ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 8 నెలలు పాటు నీరు విడుదల చేశారు. ఆయ చెరువులకు కింద ఆయకట్టు సుమారు 800 ఎకరాలు ఉంది. పలవురు రైతులు ఆయకట్టు కింద వరి ఇతర పంటలు సాగు చేసుకున్నారు. ఎక్కువ రోజులు చెరువుల్లో నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి లభ్యత పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

టమాటలో యాజమాన్య పద్ధతులే కీలకం



టమాట పంటను పరిశీలిస్తున్న సమన్వయకర్త రాధాకుమారి

కళ్యాణదుర్గం : టమాట రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్.సి. రాధాకుమారి సూచించారు. ఆదివారం కళ్యాణదుర్గం సమీపంలో రైతులు సాగు చేసిన టమాట పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె టమాట పంటలో రైతులు పాటించవలసిన మెలకువలను వివరించారు. వేసవిలో దుక్కులు లోతుగా దున్నడం వల్ల నేలలో నిద్రావస్థదశలోని పురుగులు నివారించవచ్చని, అలాగే 10 కిలోల వేపపిండిలో 90 కిలోల పశువులు ఎరువును కలిపి ఆఖరి దుక్కిలో వేసుకోవడం వల్ల మొక్క తొలి దశలో ఆశించే తెగుళ్లను నివారించవచ్చన్నారు. పొలం చుట్టూ జొన్న లేదా సజ్జ పంటలను కంచె (అడ్డు) పంటగా వేయడం ద్వారా రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గి ఆకు ఎండు తెగులు, వైరస్‌లు తగ్గుతాయన్నారు. పొలంలో నాటే ముందు నారును 10 లీటర్ల నీటికి 5 ఎం.ఎల్. ఇమిడాక్లోప్రిడ్, 10 గ్రాములు కార్బండిజం కలిపిన మందు ద్రావణంలో పది నిమిషాలు ఉంచి నాటుకోవాలి . పొలంలో ఎకరాకు 8 చొప్పున పసుపురంగు జిగురు అట్టలు, 8 నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని వీటి వల్ల తెల దోమ, తామర పురుగులు ఆకర్శించి జిగురుకు అంటుకుంటాయన్నారు. అలాగే ఎర పంటగా బంతి మొక్కలను 1.16 నిష్పత్తిలో వేసుకోవాలని ఆమె సూచించారు. టమాట నారు నాటిన 15 రోజుల తరువాత వేప కషాయాన్ని పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు విలువల బడులు అత్యవసరం



మాట్లాడుతున్న ఎస్కే చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు లెనిన్‌బాబు

కుందుర్పి: సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతులను రూపుమాపేందుకు గ్రామాల్లో విలువల బడులు ఎంతో దోహద పడుతున్నాయని ప్రజాగాయకుడు లెనిన్‌బాబు, దుర్గం రక్తదాతల సంస్థ అధ్యక్షులు తిమ్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బెస్తరపల్లి, తూముకుంట, బండమీదపల్లి, కుందుర్పి తదితర గ్రామాల్లో ఎస్కే చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న విలువల బడులను వారు సందర్శించి విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు. మండలంలో 16 గ్రామాల్లో ట్రస్టు ఆధ్వర్యంలో విలువల బడులు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను ప్రత్యేక అధ్యాపకుల ద్వారా బోధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రకృతి బడి నిర్వాహకులు, పిల్లల కథల పుస్తకం నిర్వాహకులు నారాయణశర్మ, ట్రస్టు ప్రతినిధులు లక్ష్మణమూర్తి, అనిత, సౌమ్య, దిలీప్, సాగర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విత్తన వేరుశనగ పంపిణీ



తట్రకల్లులో వేరుశనగను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

వజ్రకరూరు: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో సోమవారం నుంచి విత్తన వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభించనున్నట్లు ఏఓ మధుకర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వేరుశనగ విత్తన పంపిణీ ఏర్పాట్లను ఆదివారం ఆయన పర్యవేక్షించారు. మండలంలోని తట్రకల్లు గ్రామానికి చేరుకున్న రాయితీ వేరుశనగను స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1792 మంది రైతులు 1,602 క్వింటాళ్ల వేరుశనగకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారికి సోమవారం వేరుశనగ పంపిణీ చేస్తామన్నారు.

దశభుజ గణపతికి ప్రత్యేక పూజలు



దశభుజ గణపతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని దశభుజ గణపతి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

నీలగిరి స్వామికి..



నీలగిరి స్వామి

వజ్రకరూరు: మండలకేంద్రంలోని నీలగిరిస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు.

31న వైఎస్సార్‌సీపీ కార్యాలయం పునఃప్రారంభం

ఉరవకొండ: స్థానిక వీరశైవనగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ఈనెల 31న ఉదయం 10 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ కార్యాలయ భవనాన్ని పునర్నించామన్నారు. కార్యాలయం ప్రారంభం సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన ముఖ్య నాయకులు, సీనియర్లను ఘనంగా సత్కరిస్తామన్నారు. ముఖ్య అతిథిగా పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు హాజరవుతారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

కూడేరు: ఆదినారాయణ, రమేష్, పెద్దన్న అనే వ్యక్తులు దౌర్జన్యంగా తన భూమిని ఆక్రమిస్తున్నారంటూ మండలంలోని కడదరకుంటకు చెందిన అవిలిగొండ వెంకటేష్ ఆదివారం ఎస్‌ఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేశాడు. 65 ఏళ్లుగా సర్వేనెంబర్ 27లో 3 ఎకరాల పొలాన్ని సాగు చేస్తున్నానన్నాడు. పట్టాదారు పుస్తకాన్ని పొందానన్నారు. కానీ ఆ ముగ్గురూ ఎలాంటి ఆధారాలు లేకున్నా తమ పొలంలోకి వచ్చి అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఐ ఆ ముగ్గురిని పిలిపించి మీదిగాని భూమిలోకి ఎందుకు వెళుతున్నారని , ఇన్నేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. మీ దగ్గర ఎలాంటి ఆధారాలు లేనపుడు దౌర్జన్యంగా భూమిలోకి పోవద్దని ఎస్‌ఐ హెచ్చరించారు.

గురు గంగమ్మ అవ్వ మృతి

బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డంలో సద్గురు తొటప్పజ్జ స్వామి శిష్యురాలు గురు గంగమ్మ అవ్వ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తదితరులు గంగమ్మ అవ్వ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళురించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన తోటప్పజ్జ స్వామి భక్తులు గంగమ్మ అవ్వ మృతదేహానికి బొల్లనగుడ్డంలో అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



కూడేరు: క్యారంబోర్డు ఆడుతున్న విద్యార్థులు

కూడేరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమ, గ్రంథాలయాధికారిణి రాధారాణి సూచించారు. సమ్మర్ క్యాంపులో భాగంగా కూడేరులోని గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు క్యారంబోర్డు, చెస్‌పై శిక్షణ ఇచ్చారు. చైర్‌పర్సన్ సమ్మర్ క్యాంపును తనిఖీ చేశారు. గ్రంథాలయంలో విలువైన పుస్తకాలను అందుబాటులో ఉంచామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పాఠకులకు సూచించారు. విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని, అప్పుడే అత్యధిక మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.



వజ్రకరూరు: మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి మునెమ్మ

తెలుగు భాష గొప్పతనాన్ని మర్చిపోకూడదు

వజ్రకరూరు: తెలుగుభాష గొప్పతనాన్ని మర్చిపోకూడదని గ్రంథాలయ అధికారి మునెమ్మ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ మాతృభాష తెలుగును మర్చిపోకూడదన్నారు. తెలుగుభాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తెలుగు గుణింతాలు, పద్యాలను వివరించారు. అనంతరం విద్యార్థులచే పుస్తక పఠనం, డ్రాయింగ్, చెస్, క్యారమ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ మహబూబ్‌బాషా, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని తరిమికొడదాం

కణేకల్లు: మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్న బీజేపీని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఏఐటీఎఫ్‌యూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న అన్నారు. స్థానిక చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తొమ్మిదేళ్ల కాలంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి పలు ఘటనలకు కారణమైందని మండిపడ్డారు. మోడీ హటావ్ ఉద్యమం చేపట్టి బీజేపీ సర్కార్‌ను తరికొట్టాలన్నారు. కేంద్రంలో మోడీ, అమిత్‌షాల నియంత పాలన కొనసాగుతోందన్నారు. పెత్తందారీ వ్యవస్థకు అడగులు మడుగులొత్తేలా పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు కూలి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జయప్ప, జిల్లా నాయకులు ఓబులేషు, సురేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

గుమ్మఘట్ట: మండలంలోని బీటీపీ గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.అంజినప్ప (70) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించి, అండంగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ఈ నెల 3న గుమ్మఘట్ట సమీపంలో ఆటో, ద్విచక్రవాహనం ఢీ కొన్న ఘటనలో తీవ్రంగా గాయపడి, చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నాగరాజు, శృతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నారాయణరెడ్డి, ఎస్.వన్నూరుస్వామి, గిరిరెడ్డి, హనుమంతు, వన్నూరుస్వామి, కాటా వన్నూరుస్వామి, దేవరాజు, ఏకాంత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నేడు భూమిపూజ

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం గ్రామసమీపంలో వున్న చెరువు అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం 7 గంటలకు భూమి పూజ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ ఆదివారం తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపడుతున్న 'అమృత సరోవర్'లో భాగంగా చెరువు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

పరామర్శ

బొమ్మనహాళ్: మండలంలోని ఆవులెన్న గ్రామ మాజీ సర్పంచ్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు సభ్యుడు ఉప్పర నారాయణస్వామి కుమారుడు నరసింహులు ఆదివారం కళ్యాణదుర్గం సమీపంలో ద్విచక్ర వాహనంలో వస్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని సవీరా ఆస్పత్రికి తరలించారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సీపీ వీరన్నలు ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

● అ'పూర్వ' సమ్మేళనం



కణేకల్లు: 30 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



బొమ్మనహాళ్: అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కణేకల్లు: మండలంలోని యర్రగుంట జెడ్పీ హైస్కూల్‌లో 1991-92 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల వేదికగా కలుసుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో.. అప్పటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులు శ్రీరాములు, ప్రణవానంద, నారాయణరెడ్డి తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్, నిర్వాహకులు పర్వతరెడ్డి, బసవరాజు, సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకుడు కెనిగుంట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేశారు. 1999-2000లో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు. నాడు విద్య నేర్పిన నిర్మల, హేరాల్డ్, యల్లప్పరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్ తదితరులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరేసముద్రం, కృష్ణమూర్తి, కర్రిబసిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా మా క్లయింట్ T.N. చాంద్‌బాషా, S/o T.N. బాబాసాబ్, కళ్యాణదుర్గం, అనంతపురం జిల్లా వారి తరపున యిచ్చు పబ్లిక్ నోటీసు ఏమనగా మా క్లయింట్‌కు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో Sy. No. 351-3C-2B-1A2 లో తూర్పు-పడమర : 28 ¼ అడుగులు; ఉత్తర-దక్షిణం : 29 ¾ అడుగులు విశాలంగల ప్లాటు 30-07-2021 తేదీన రిజిష్టర్ దాన దస్తావేజు నెం. 2733/2021 ద్వారా సంక్రమించినది. మా కక్షిదారునికి సదరు ప్లాటు పై సర్వ హక్కులున్నవి. కాని కళ్యాణదుర్గంకు చెందిన T.N. ఆసిఫ్ అలీ, S/o T.N. బషీర్ అను అతను 22-02-2022 తేదీన ఒక విక్రయ పత్రము సృష్టించి యితరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నాడు అని తెలిసినది. కావున సదరు T.N. ఆసిఫ్ అలీ, S/o బషీర్‌తో సదరు ప్లాటు పై లావాదేవీలు జరిపిన ఎడల మా కక్షిదారుడు తీసుకొనబోవు క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులుగుదురని తెలియజేయడమైనది.

అల్లు నారాయణప్ప, అల్లు హరినారాయణ,
అడ్వకేట్స్, అనంతపురము. ఫోన్: 9908616177

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

రాయదుర్గం డివిజన్

9010470185, 9010006852, 9010223701